ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 30.04.2025 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ గా నిలవనుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
2. రాష్ట్రంలో విత్తనోత్పత్తి, నాణ్యతా ప్రమాణాల అమలుకు కొత్త చట్టం తేనున్నామని విత్తనాభివృద్ధి సంస్థ అధ్యక్షులు సుంకేటి అన్వేష్ రెడ్డి తెలిపారు.
3. తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలను మరి కొద్ది సేపట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు.
4. సంఘ సంస్కర్త మహాత్మ బసవేశ్వరుడి 892వ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.

KHAMMAM - PONGULETI

భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ గా నిలవనుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏ పని చేసినా ప్రజలకు ఉపయోగపడాలనే కోణంలోనే చేస్తుందన్నారు. ఒక జీవో తీసుకొస్తే సమస్యలు తీర్చేదిగా ఉండాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో భూసమస్యలు పరిష్కారం కాకపోగా, కొత్తవి ఎదురయ్యాయన్నారు. దేశంలోని 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను పరిశీలించి భూ భారతి చట్టం రూపొందించామని మంత్రి తెలిపారు.

(PTC)

PONNAMG PRABHAKAR

బసవేశ్వరుడు జగత్ గురువని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కులమత రహిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన సాగించిన కృషి అనిర్వచనీయమన్నారు. మహాత్మా బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద ఆయన విగ్రహానికి మంత్రి నివాళులు అర్పించారు. పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. వివక్షకు తావు లేని సమాజ నిర్మాణానికి బసవేశ్వరుడు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో సమాజం ముందుకు సాగవలసి ఉందన్నారు. బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలియవలసిన అవసరం ఉందన్నారు.

(DESK)

SEED CORPORATION:

రాష్ట్రంలో విత్తనోత్పత్తి, నాణ్యతా ప్రమాణాల అమలుకు సంబంధించి కొత్త చట్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ అధ్యక్షులు సుంకేటి అన్వేష్ రెడ్డి ఈ విషయం ఆకాశవాణి హైదరాబాద్ ప్రతినిధికి చెప్పారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని పరిణామాల అనంతరం విత్తనాభివృద్ధి, కంపెనీలతో రైతుల ఒప్పందాలు వంటి అంశాలలో

వితన కంపెనీలపై నియంత్రణలు అవసరం అని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా చర్చలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. వితన సరఫారాలో కూడా మహిళా సంఘాల సేవలను వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కాగా విత్తనాలు పెద్దమొత్తంలో కావలసినపుడు రైతులు కొంతమంది కలసి కానీ, మహిళా సంఘాల అద్వారా కానీ తెలియజేస్తే విత్తనాలను రైతుల వద్దకే పంపుతామని వితనసంస్థ అధ్యక్షులు తెలియజేశారు.

(Sound byte- Anvesh Reddy - Seed)

MSL

**Simhachalam Incident**

విశాఖ జిల్లా సింహాద్రి శ్రీ వరాహ నరసింహ స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో ఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ...మరణించిన వారి కుటుంబాలకు 25లక్షలు, గాయపడిన వారికి 3లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేయాలని ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. సింహాచలం ప్రమాద ఘటన పట్ల రాష్ట్రపతి ద్రౌపది మూర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు రెండు లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయల చొప్పున ప్రధానమంత్రి పరిహారం ప్రకటించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా జరిగిన ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

(Shankar)

SSC Results

తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు మరి కొద్ది సేపట్లో విడుదల కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవీంద్రభారతి వేదికగా ఫలితాలను విడుదల చేస్తారు. జీపీఏ విధానాన్ని తొలగించినందున ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కుల గ్రేడ్లు ఇవ్వనున్నారు. కనీస

మార్కులు వస్తే పాస్ అని, లేదంటే ఫెయిల్ అని మార్కుల మెమోపై నమోదుచేస్తారు. ఫలితాలను www.results.bsetelangana.org, rsults.bse.telangana.gov.in, తదితర వెబ్‌సైట్ల ద్వారా తెలుసుకోవచ్చని ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఒక ప్రకటనలో తెలిపారు.

(PN)

Waves-Trailer:

ప్రపంచ ఆడియో విజువల్ అండ్ ఎంటర్ టైంమెంట్ సదస్సు సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ తయారీ పోటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్వేశ్ నిష్టా టాప్ 20 లో ఒక్కరిగా స్థానం దక్కించుకున్నారు. రేపటి నుంచి ముంబయి లో జరిగే ఈ సదస్సుకు ఆయన హాజరవుతున్నారు. ట్రాయిలర్ మేకింగ్ పోటీలో 600ల మందితో పోటీ పడినట్లు అన్వేశ్ నిష్టా ఆకాశవాణి ప్రతినిధికి చెప్పారు.

(Sound bite- Anvesh)

(ఎం ఎస్ ఎల్)

TS NEW CS

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ఈ రోజు సాయంత్రం బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉద్యోగ విరమణ చేస్తుండటంతో ఆమె స్థానంలో రామకృష్ణారావును ప్రభుత్వం ప్రధాన కార్యదర్శిగా నియమించింది. 1991 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు గతంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుండి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.

(SHANKAR)

Rajanna siricilla sports

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో 14 ఏళ్ల లోపు బాలబాలికలకు వేసవి సెలవుల్లో వివిధ క్రీడాంశాల్లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అజ్మీరా రాందాస్ చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...మే 1

నుంచి జూన్ 6వరకు జరిగే శిక్షణ శిబిరం సిరిసిల్ల రాజీవ్ నగర్ లోని మినీ స్టేడియంలో కొనసాగు తుందని తెలిపారు.

బైట్....అజ్మీరా రాందాస్

పిటిసి రాజన్న సిరిసిల్ల

SIRICILLA

12వ శతాబ్దంలోనే మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. బసవేశ్వరుడు సామాజిక తత్వవేత్త అని , సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన గొప్ప అభ్యుదయ వాది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, వీరశైవ, లింగాయత్ కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

(PTC)

NAGAR KURNOOL

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో బసవేశ్వరుడి జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామజిక వేత్తగా బసవేశ్వరుడు చరిత్రలో నిలిచిపోయారన్నారు. జిల్లా కేంద్రంలో విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

(PTC)

ASIFABAD POLICE

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి ఇళ్లలో పోలీసులు సోదాలు నిర్వహించి 10 మంది పై కేసు నమోదు చేసి 11 లక్షల నగదును

స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా వడ్డీ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ఏఎస్పి చిత్తరంజన్ తెలిపారు.

(PTC)

SANGAREDDY

మహాత్మ బసవేశ్వరుడు గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది అని సంగారెడ్డి శాసనసభ్యుడు చింతా ప్రభాకర్ అన్నారు. బసవేశ్వరుడి జయంతి సందర్భంగా సంగారెడ్డిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సంస్కర్తగా బసవేశ్వరుడు సమాజానికి అందించిన సేవలను కొనియాడారు.

(PTC)

CISCE results

ఐసీఎస్ఈ (10వ తరగతి), ఐఎస్సీ (12వ తరగతి) ఫలితాలను 'కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ ఆఫ్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్ బోర్డు (CISCE)' విడుదల చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను results.cisce.org అధికారిక వెబ్సైట్లో చెక్ చేసుకోవచ్చు. కెరీర్స్ పోర్టల్, డిజిలాకర్లోనూ స్కోర్కార్డులు పొందొచ్చు. విద్యార్థులు తమ రోల్ నంబరుతో పాటు క్యాప్చా కోడ్ను ఎంటర్ చేసి ఫలితాలు పొందొచ్చు.

(desk)

WEATHER

రాష్ట్రంలో మే 5వరకు పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రోజు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని

వెల్లడించింది. నిన్న పలు జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా, నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 43.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది.

(PN)

YADADRI

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లిలోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు మృతి చెందారు. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్‌లోని 18ఏ బ్లాక్ లో నిన్న సాయంత్రం భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి భవనం కుప్పకూలింది. ఘటన సమయంలో భవనంలో మొత్తం తొమ్మిది మంది కార్మికులు పని చేస్తున్నారని కంపెనీ యాజమాన్యం తెలిపింది.

(PTC)